జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్





నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

సోమవారం, ఏప్రిల్ 13, 2026 పేజీలు:8


# అధికారుల నిర్లక్ష్యపు నీడలో కోటకొండ ఆయుర్వేదిక్ హాస్పిటల్

## రెగ్యులర్ డాక్టర్ నియమించి ప్రజలకు పూర్తిస్థాయి వైద్యం అందుబాటులోకి తేవాలి సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ డిమాండ్





**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి)**
నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో ప్రభుత్వ భవనాలైన ఆయుర్వేదిక్ వైద్యశాల మీద అధికారుల పర్యవేక్షణ నిర్లక్ష్యంతో పూర్తిగా శిథిలావస్థ కు చేరడమే కాకుండా అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది . కోటకొండ ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యశాల, ఇక్కడ డ్యూటీ చేయాల్సిన డాక్టర్ ఎక్కడో

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి

## మంత్రి చిరుకానుకగా చిన్నారులకు శాలువతో సన్మానం



# ట్రాక్టర్ ఢీకొని పూల వ్యాపారి మృతి



నర్వ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి
ట్రాక్టరు బైక్ ఢీకొని బైక్ పై వెళ్తున్న వ్యక్తి పూల వ్యాపారి వెంకటేష్ 43 అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన నారాయణపేట జిల్లా నర్వ మండలం బేకర్పల్లి గ్రామం శివారులో జరిగింది శనివారం మధ్యాహ్నం జరిగింది, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి,

# ఇంటర్ ఫలితాల్లో ప్రతిభా ప్రళయం

- ప్రతిభా జాబితాలో మెరిసిన జిల్లా విద్యార్థులు
- రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులతో సత్తా చాటిన ప్రతిభ కళాశాల విద్యార్థులు..

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి బ్యూరో)
ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో జిల్లా విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాల్లో అగ్రస్థానాలు సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారు.
ప్రథమ సంవత్సరం ఎం పి సి విభాగంలో కే. రిషిక్, ఆర్. రీతేశ్ 468/470 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. కే. చంద్రన్, ఎన్. ప్రసన్నకుమార్, వై. సందీప్, డి. అభిరామ్, జి. జష్వంత్ తదితరులు



# ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి

కొల్లాపూర్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి

కొల్లాపూర్ నియోజక వర్గం మండల పరిధిలో ఉన్నసింగోటం గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన మంత్రి జూపల్లి.నమ్ముకున్న కుటుంబానికి అండగా నిలిచిన మంత్రి

కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో జ్యోతి భర్త వెంకట్ అనే మహిళా కుటుంబం ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారు వారికి అండగా నిలిచి మంత్రి జూపల్లి, కృష్ణారావు నియోజకవర్గంలో ఉన్న ప్రజల అందరిని సొంత మనుషులు భావించే జూపల్లి. బడుగు బలహీన వర్గాల ప్రజలకు వారికి ఇల్లు లేదనే విషయాన్ని మంత్రి జూపల్లి తెలుసుకొని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి, ఆదివారం రోజు సింగోటం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి భూమి పూజ కార్యక్రమంలో స్వయంగా మంత్రి జూపల్లి కృష్ణారావు గారు పాల్గొని. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని మంత్రి జూపల్లి ప్రారంభించారు, అదేవిధంగా చిన్నారులకు శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో. మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యపు నీడలో కోటకొండ ఆయుర్వేదిక్ హాస్పిటల్





వరంగల్ జిల్లా లో డిప్టేషన్ గా కొనసాగడానికి అనుమతి ఇచ్చినారు. కానీ కోటకొండ హాస్పిటల్ నుంచి జీతం తీసుకుంటూ, ఇక్కడి ఆయుర్వేదిక్ వైద్యశాల ను నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారు. ఆయుర్వేదిక్ వైద్య అధికారులు, దీని మీద దృష్టి సారించకపోవడం ఎవరు అడగడం లేదని దాదాపుగా మూడు నాలుగు సంవత్సరాల నుండి నిర్లక్ష్యానికి గురవుతుంది. ఇక్కడ డ్యూటీ చేయాల్సిన రెగ్యులర్ డాక్టర్ వరంగల్ లో తన పలుకుబడితో డిప్టేషన్ గా అక్కడ డ్యూటీ చేస్తున్నారు. జీతం మాత్రం కోటకొండ ఆస్పత్రి పేరు మీద నుండి తీసుకుంటున్నారు. ప్రజలకు అందించాల్సిన మందులు ఎందుకు పనికి రాకుండా పోతున్నాయి. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారులు, లక్షలతో నూతన హాస్పిటల్ బిల్డింగ్, ఆరోగ్య స్వస్థత కేంద్రం నిర్మించి చేతులు దులుపుకున్నారు. కనీసం అక్కడ ఒక అటెండర్ను కూడా, నియమించకపోవడం విడ్డూరం. ఆయుర్వేదిక్ హాస్పిటల్ లో మందులు ఈపాటికి పూర్తిగా అయిపోయి, వాడటానికి పనికి రాకుండా ఎన్నో సంవత్సరాలు గడుస్తుంది. టైం దాటిపోయి ఉన్నాయి. అయినా దీని మీద అధికారలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నరూ, ఒకప్పుడు కోటకొండ గ్రామంలో ఆయుర్వేదిక్ హాస్పిటల్ ఎంతో ప్రాముఖ్యత కలిగి ప్రజలకు మందులను అందించిన చరిత్ర, కోటకొండ ఆయుర్వేదిక్ హాస్పిటల్ కి ఉంది, అలాంటి ఆయుర్వేదిక్ హాస్పిటల్ ను నేడు నూతన జిల్లా అయిన తర్వాత సమీపానికి వచ్చిన జిల్లా అధికారులు, కూతబెట్టి దూరంలో ఉన్న కోటకొండ ఆయుర్వేదిక్ హాస్పిటల్ పర్యావేక్షణ చేయకపోవడం పనితనానికి నిదర్శనం. దాంతో అసాంఘిక కార్యక్రమాలకు చెడు వ్యసనాలకు నిలయంగా మరి నా కోటకొండ ఆయుర్వేదిక్ హాస్పిటల్ దుస్థితి, దీనంతటికీ ప్రధాన కారణం జిల్లా మరియు ఆయుర్వేదిక్ వైద్యాధికారుల నిర్లక్ష్యం,ఇప్పటికైనా ఇక్కడ రెగ్యులర్ డాక్టర్,ఫార్మసిస్ట్ ను అటెండర్ ను నియమించి, కోటకొండ ప్రభుత్వ ఆయుర్వేదిక్ హాస్పిటల్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కె. కాశీనాథ్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు డిమాండ్ చేస్తున్నారు

6

## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభా ప్రళయం

కూడా 468 మార్కులతో ప్రతిభ చాటారు. అదే విధంగా పలు విద్యార్థులు 467 మార్కులు సాధించి మెరిసారు. బై పిసి విభాగంలో డి. మానస 438/440 మార్కులతో అగ్రస్థానాన్ని దక్కించుకోగా, ఎన్. నవ్య, రమణ ఫిరోజ్, పూజిత, ఇషాకుల్ తదితరులు 437 మార్కులతో నిలిచారు. మరికొందరు విద్యార్థులు 436, 435 మార్కులతో మంచి ఫలితాలు సాధించారు.ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఇ. వైష్ణవి 994/1000 మార్కులతో అద్భుత ప్రతిభ కనబరిచింది. యు. వైష్ణవి, డి. హారిత, కె. రాహుల్ తదితరులు 993 మార్కులు సాధించారు. పలు విద్యార్థులు 990కు పైగా మార్కులు సాధించి ప్రతిభ చాటారు.

బిపిసి ద్వితీయ సంవత్సరం విభాగంలో కే. వైష్ణవి 992/1000 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, పి. సుప్రజ 991 మార్కులతో ఆమెను అనుసరించింది. మొత్తంగా ఎంపీసీ బిపిసి ప్రథమ సంవత్సరం విభాగాల్లో 400కు పైగా మార్కులు సాధించిన వారు 432 మంది కాగా, ద్వితీయ సంవత్సరం విభాగాల్లో 900కు పైగా మార్కులు సాధించిన వారు 508 మంది ఉన్నారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థులను అభినందిస్తూ, వారి విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించింది. తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కష్టపడి చదివే తత్వం ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు.

# ట్రాక్టర్ ఢీకొని పూల వ్యాపారి మృతి



వనపర్తి జిల్లా అమరచింత మండలం పామ్ రెడ్డి పల్లె గ్రామానికి చెందిన పూల వ్యాపారి వెంకటేష్ 43 తన ద్విచక్ర వాహనంపై పెద్ద కడుమూరు వైపు వెళ్తుండగా, ఎదురుగా ఇటుక లోడుతో మక్తల్ మండలం సత్యారం గ్రామానికి చెందిన ఇటికల లోడు ట్రాక్టర్ అమరచింతవైపు వెళుతున్న ఇటికల ట్రాక్టర్ బైకును ఢీకొనడం వలన బైక్ పై వస్తున్న వెంకటేష్ తీవ్ర గాయాలతో విలవిలలాడుతూ రోడ్డున పడిపోయాడు, చికిత్స నిమిత్తం ఆత్మకూర్ ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి మహబూబ్నగర్కు మెరుగైన చికిత్స కోసం వెళుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు, ముక్తల్ మండలం సత్యవార్ గ్రామానికి చెందిన ఇటిక్యాల ట్రాక్టర్ ఈ సంఘటనపై ఎస్సైని వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు

## పోటు రంగారావుపై దేశద్రోహం కేసు వెంటనే ఎత్తివేయాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి సలీమ్

**మక్తల్ ,ఏప్రిల్ 12**

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి పోటు రంగారావుపై కేంద్ర ప్రభుత్వం, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) నమోదు చేసిన దేశద్రోహం సహా ఇతర కుట్ర కేసులను తక్షణమే ఎత్తివేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి సలీమ్ డిమాండ్ చేశారు. ఆదివారం మక్తల్ పట్టణంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై పోరాడుతూ, కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తున్న నాయకులపై ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసి వేధింపులకు గురిచేస్తున్నారని విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ ప్రజలపై భారాలు మోపుతున్న విధానాలను వ్యతిరేకించినందుకే పోటు రంగారావును లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు.

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చట్టబద్ధంగా బహిరంగ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తోందని, అలాంటి కార్యకలాపాలను అణచివేయడానికి తప్పుడు కేసులు బనాయించి నాయకులను జైళ్లకు పంపేందుకు పాలకవర్గాలు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. పోటు రంగారావు గత 50 సంవత్సరాలుగా విప్లవోద్యమంలో భాగంగా పీడీఎస్‌యూ, పీవైఎల్ వంటి విద్యార్థి, యువజన సంఘాల్లో పనిచేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నారని తెలిపారు. అలాంటి నాయకుడిపై తప్పుడు ఆరోపణలు చేసి కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి హానికరమని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం నమోదు చేసిన దేశద్రోహం, యూఏపీఏ వంటి కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏజీ. భుట్టో, డివిజన్ నాయకులు, భాస్కర్ పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దు, అరుణోదయ సంస్కృతిక సంఘం నాయకులు ఎం. గోపి, రైతు సంఘం జిల్లా నాయకులు పి .నరసింహ, తిమ్మయ్య, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



# పేదరికాన్ని జయించి టాప్ స్కోరర్‌గా ట్రినిటీ కాలేజీ విద్యార్థి

**-నిరుపేద కుటుంబం నుంచి 994 మార్కులు ఎ.రాజు అద్భుత విజయం**

**-ఇంటర్ బైపీస్ లో 994 మార్కులు సాధించిన ఎ. రాజు గద్వాల యువకుడి ఘనత**



**గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 12:** ఇంటర్మీడియట్ ఏప్రిల్ 12వ తారీఖున ఆదివారం ఫలితాలు వెలువడగా ట్రినిటీ కళాశాలలో ఇంటర్ బైపీసీలో ప్రభంజనం సృష్టించిన ఏకైక విద్యార్థి ఎ.రాజు.ప్రతిభకు పేదరికం అడ్డుకాదని మరోసారి నిరూపించాడు. కరీంనగర్ జిల్లాలో ట్రినిటీ కళాశాలలో విద్యార్థి ఎ.రాజు ఇంటర్మీడియట్ బైపీసీలో 1000 మార్క్ లకు గను994 మార్కులు సాధించి అద్భుత ప్రతిభ సత్తా చాటి కనబరిచాడు.విద్యార్థి యొక్క పూర్తి బయోడేటా జోగులాంబ గద్వాల జిల్లా,గద్వాల మండలం అనంతపురం గ్రామానికి చెందిన డేవిడ్ శారద దంపతులకు ముగ్గురు సంతానం రెండవ సంతానం ఎ.రాజు నిరుపేద కుటుంబంలో జన్మించాడు కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా,తన కృషి పట్టుదలతో చదువుపై దృష్టి పెట్టి ఈ గొప్ప విజయాన్ని అందుకున్నాడు.రాజు సాధించిన ఈ ఫలితంపై కాలేజీ యాజమాన్యం, అధ్యాపకులు,గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.అతని విజయాన్ని చూసి ఇతర విద్యార్థులు కూడా ప్రేరణ పొందాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో డాక్టర్‌గా మారి ప్రజలకు సేవ చేయాలని రాజు లక్ష్యంగా పెట్టుకున్నాడు.

994 మార్కులతో మెరిసిన ట్రినిటీ కాలేజీ విద్యార్థి ఎ.రాజు.""ఎ.రాజు మాట్లాడుతూ,పరిస్థితులు ఎలా ఉన్నా కష్టపడి చదివితే తప్పకుండా ఫలితంవస్తుంది.నాతల్లిదండ్రుల ఎంతో కష్టాలలో ఉన్న నన్ను చదివిస్తున్నారు నా గురువులు,తల్లిదండ్రుల సహకారంతో ఈ విజయాన్ని సాధించాను పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు నాగురి నా లక్ష్యం ఒక్కటే మంచి డాక్టర్ అయిన తర్వాత ప్రజలకు సేవ చేయాలని నా తల్లిదండ్రుల ఆశయం అని తెలిపారు.

"కాలేజీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..ఎ.రాజు మా కాలేజీ కి ఎంతో మంచి పేరు తెచ్చినందుకు ఎంతో గర్వకారణంగా ఉంది అతని కృషి,క్రమశిక్షణ ఇతర విద్యార్థులకు ఆదర్శం అని తెలిపారు.""గ్రామస్తులు మాట్లాడుతూ..మా గ్రామానికి చెందిన ఎ.రాజు ఇంత మంచి మార్కులు సాధించడం చాలా గర్వంగా ఉంది.ఇంకా ఉన్నత స్థాయికి చేరాలని గ్రామస్తులు బంధువులు కోరుకుంటున్నారు.

# కొల్లాపూర్‌కు రైల్వే లైన్ తెచ్చే బాధ్యత మంత్రి, ఎంపీలదే

**– సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి డిమాండ్**

**కొల్లాపూర్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి**

దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న జడ్చర్ల కొల్లాపూర్ నంద్యాల రైల్వే లైన్‌ను తక్షణం సాధించాల్సిన బాధ్యత రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు స్థానిక ఎంపీ మల్లు రవి దేనని సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం రోజు కొల్లాపూర్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కొల్లాపూర్ గర్జన మహా ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.ఎం.డి. ఫయాజ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ, కొల్లాపూర్ ప్రాంత అభివృద్ధికి కీలకమైన ఈ రైల్వే లైన్ కోసం సిపిఐ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.ఈ అంశాన్ని పార్లమెంట్‌లో ముఖ్యంగా రాజ్యసభలో ప్రస్తావించేందుకు సిపిఐ ఎంపీలతో కలిసి కృషి చేస్తామని వెల్లడించారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ ముందుండే పార్టీ సిపిఐ అని పేర్కొంటూ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ఆర్టీసీ డిపో కొల్లాపూర్ రెవెన్యూ డివిజన్ వంటి అనేక ప్రజా ఉద్యమాలను విజయవంతంగా నడిపిన చరిత్ర సిపిఐకి ఉందని గుర్తుచేశారు. రైల్వే లైన్ సాధన కోసం కూడా ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం. బాల నరసింహ మాట్లాడుతూ, మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి రైల్వే ప్రాజెక్టుకు అవసరమైన నిధుల్లో రాష్ట్ర భాగస్వామ్యాన్ని సాధించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఎంపీ మల్లు రవి ఈ అంశాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించి, కొల్లాపూర్ ప్రాంతానికి న్యాయం




చేయాలని కోరారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ పెబ్బేటి విజయుడు ఆర్ ఇంద్ర కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు పెద్దకొత్తపల్లి మండల కార్యదర్శి బొల్లెద్దుల శ్రీనివాసులు కోడేరు మండల పార్టీ కార్యదర్శి తప్పెట కిరణ్ కుమార్ కొల్లాపూర్ పట్టణ కార్యదర్శి ఎండి యూసుఫ్ సహాయ కార్యదర్శి రమణ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి జిల్లా ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాసులు జి కురుమయ్య డాక్టర్ సి హె శ్రీనివాసులు పి పర్శరాములు నాయకులు లక్ష్మీనారాయణ దేవస్థానం నిరంజన్ నాయుడు కృష్ణ ఇటికల కురుమయ్య సంఘం కృష్ణ రాము రాధాకృష్ణ జి వెంకటస్వామి రామకృష్ణ బి గోపాల్ మండల కృష్ణ బండి వెంకటమ్మ కాటం బాలస్వామి దండి కురుమయ్య ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పర్వతాలు నరసింహ సుదర్శన్ గౌడ్ చందు మధు కవిత నరసింహ తదితరులు పాల్గొన్నారు .

# ఇంటర్ ఫలితాల్లో శాంతినగర్ విద్యార్థిని ఝాన్సీ అద్భుత ప్రతిభ

వడ్డేపల్లి ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి):ఆదివారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో వడ్డేపల్లి మున్సిపాలిటీకి చెందిన ఝాన్సీ అత్యధిక మార్కులతో కళాశాల టాపర్ గా నిలిచింది. జడ్చర్ల గురుకుల పాఠశాలలో బైపీసీ చదువుతున్న ఝాన్సీ 1000మార్కులకు గాను 990 మార్కులు సాధించి కళాశాల కు టాపర్ గా నిలిచింది.ఈ విధంగా అద్భుత ప్రతిభను కనపరిచినందుకు జమ్ములమడుగు కాలనీ వాసులు అధ్యాపకులు, మిత్రులు,విద్యార్థికి అభినందనలు తెలిపారు.వీరి తల్లి తండ్రులు ఎగ్ చపాతి బండి నడుపుతూ జీవనము సాగిస్తున్నారు.తమ కష్టానికి తగిన ఫలితం తెచ్చినందుకు



తల్లితండ్రులు చాలా సంతోషం వ్యక్తము చేసారు.

# ఇంటర్ ఫలితాల్లో మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సత్తా

## -జిల్లాలో అగ్రస్థానం,విద్యార్థుల ప్రతిభ వెల్లివిరిసింది

**ద్వితీయ సంవత్సరం 95%,ప్రథమ సంవత్సరం 80% ఉత్తీర్ణత**

**మల్దకల్ ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి):** ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రథమ,ద్వితీయ సంవత్సరాల్లో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ జి.శ్రీలత తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ద్వితీయ సంవత్సరంలో కళాశాల 95 శాతం ఉత్తీర్ణత సాధించగా,ప్రథమ సంవత్సరంలో 80 శాతం ఉత్తీర్ణత నమోదు చేసినట్లు పేర్కొన్నారు.ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు.ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 443 మార్కులు సాధించిన ఎం.వీరేష్ కళాశాల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచాడు.వి.శ్రీనివాసులు 442 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించాడు.బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 397 మార్కులు సాధించిన జి.శివ మొదటి స్థానంలో నిలిచాడు.సీఈసీ విభాగంలో వినయ్ 500 మార్కులకు గాను 365 మార్కులు సాధించి తన విభాగంలో అగ్రస్థానంలో నిలిచాడు.ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 917 మార్కులు సాధించిన బైపీసీ విద్యార్థిని స్నేహ కళాశాల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది.886 మార్కులు సాధించిన పుష్పావతి ద్వితీయ స్థానంలో నిలిచింది.ఎంపీసీ విభాగంలో కె.శివ ప్రసాద్ గౌడ్ 851 మార్కులు,సీఈసీ విభాగంలో ఎరుసలేం 638 మార్కులు సాధించి తమ తమ విభాగాల్లో అగ్రస్థానాల్లో నిలిచారు.కళాశాలకు మంచి ఉత్తీర్ణత శాతం రావడానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని,కష్టపడి చదివిన విద్యార్థులను ప్రిన్సిపల్ జి.శ్రీలత పేరుపేరునా అభినందించారు.అలాగే పూర్వ ప్రిన్సిపల్ జి.కృష్ణ కూడా అధ్యాపకులు,విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.








# గద్వాల వాగ్దేవి కాలేజీకి ఇంటర్ ఫలితాల్లో ఘన విజయం

**-ఇంటర్ ఫలితాల్లో వాగ్దేవి కళాశాల ప్రతిభకు మెరుగులు**

**-990,984 మార్కులతో విద్యార్థుల అద్భుత ప్రదర్శన**

**-విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్,ప్రిన్సిపాల్**



P.B SWETHA
MPC 458/470



B. SHIVA RAM
MPC 450/470



SOWMYA SINGH
MPC 987/1000



U. JAYATHI
BiPC 980/1000



K. PRAVALIKA
MPC 990/1000



E.ANJALI
BiPC 984/1000





HOORIA NOORIN

**గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 12:**
ఆదివారం ఇంటర్మీడియట్ ఫలితాలు తెలపడంతో గద్వాల జిల్లా కేంద్రంలోని రెండవ రైల్వే గేట్ సమీపంలో ఉన్నటువంటి శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మరోసారి కళాశాల ప్రతిష్టను చాటిచెప్పారు.
ఎం.పీ.సీ.మొదటి సంవత్సరంలో జశ్వంత్ 470 కి 464 మార్కులు సాధించి ప్రతిభ చూపగా, పూజ 440కి 425 మార్కులు సాధించి మంచి ఫలితాన్ని సాధించారు.ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో ఎం.పీ.సీ.లో కె.ప్రవళిక 1000 కి 990 మార్కులు సాధించి కళాశాలలో ప్రథమ స్థానంతో పాటు జిల్లా లో రెండో ర్యాంక్ సాధించింది.బై.పి.సి.లో ఇ.అంజలి 1000 కి 984 మార్కులు సాధించి విశిష్ట ఫలితాన్ని సాధించి గొప్ప విజయం పొందారు. వీరితోపాటు మిగతా విద్యార్థులు కూడా మంచి ఫలితాలతో విజయం సాధించారు.ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్. మహేందర్,ప్రిన్సిపల్ విజయలక్ష్మి మరియు అధ్యాపక బృందం అభినందిస్తూ వారు మాట్లాడుతూ..ఈ సంవత్సరంలో ఫస్ట్ ఇయర్,సెకండ్ ఇయర్ విద్యార్థులు మంచి ఫలితాలతో విజయం సాధించడంతో కాలేజీకి మంచి పేరు తేవడం జరిగింది అని ముందు చదువుల్లో వారి భవిష్యత్తు మరింత విజయవంతంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీల విద్యార్థినుల ఘన విజయం

**-900 మార్కులపైగా సాధించిన 85 మంది బాలికలు**

**-86 శాతం నమోదైన ఉత్తీర్ణత**

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ జిల్లా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల (కేజీబీవీ) విద్యార్థినులు ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.ఆదివారందుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలోని కేజీబీవీ విద్యార్థినులు ఉత్తీర్ణత శాతంలో మంచి ప్రదర్శనతో జిల్లాలోని 11 కేజీబీవీలలో ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు మొత్తం 509 మంది విద్యార్థినులు హాజరయ్యారు వీరిలో438 మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారు. దీంతో ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్‌లో మొత్తం 86 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది.ఈ ఫలితాల్లో ప్రత్యేకంగా 85 మందికి పైగా విద్యార్థినులు 900కు పైగా మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభను చాటుకున్నారని కేజీబీవీల పర్యవేక్షణాధికారిని శోభారాణి అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటూ ఈ స్థాయి మార్కులు సాధించడంపట్ల కేజీబీవీల ప్రత్యేక అధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో కూడా కేజీబీవీ విద్యార్థినులు మెరుగైన ఫలితాలు సాధించారు. జిల్లాలోని 20 కేజీబీవీల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు 1,024 మంది విద్యార్థినులు హాజరుకాగా,వీరిలో 792 మంది ఉత్తీర్ణత సాధించారు.దీంతో ప్రథమ సంవత్సరంలో 77 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు పర్యవేక్షణ అధికారిని శోభారాణి వెల్లడించారు.
ఈ ఫలితాల్లో 150 మందికి పైగా విద్యార్థినులు 400కు పైగా మార్కులు సాధించడం విశేషంగా నిలిచిందని,విద్యార్థినుల కృషి,ఉపాధ్యాయుల



మార్గదర్శనం,కేజీబీవీ పాఠశాలల ప్రత్యేక బోధనా విధానాలతో ఈ విజయాలు సాధ్యమయ్యాయని కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభను అధికారులు అభినందిస్తూ,భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు కొనసాగిస్తామని గ్రామీణ బాలికల విద్యలో కేజీబీవీల పాత్ర మరింత బలోపేతమవుతోందని ఈ ఫలితాలు స్పష్టంగా చూపిస్తున్నాయని ఆమె అభిప్రాయపడ్డారు.ఈ విజయంతో కేజీబీవీ విద్యార్థినులు ఉన్నత విద్య వైపు ముందడుగు వేస్తూ,గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి సప్లమెంటరీలో ఉత్తీర్ణత సాధించేలా బాలికలను సిద్ధం చేయనున్నట్లు ఆమె తెలిపారు.గత సంవత్సరం ఇంటర్ లో 1,024 ఫలితాల్లో ద్వితీయ సంవత్సరంలో 82% నమోదు కాగా, మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో 75% ఉత్తీర్ణత శాతం నమోదయినట్లు ఆమె తెలిపారు.

## వడ్డేపల్లిలో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం



**వడ్డేపల్లి ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి):**
ఆదివారం వడ్డేపల్లి మండల కేంద్రంలో ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ నీలి శ్రీనివాస్, వడ్డేపల్లి మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి,ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు దేవేంద్ర, మైనారిటీ విద్యార్థి నాయకులు నవాజ్,తదితర ముఖ్య నాయకులు హాజరయ్యారు.

## అయిజలో రెండు బైక్‌ల ఢీకొనడం ముగ్గురికి గాయాలు

**–ఒకరి పరిస్థితి విషమం గద్వాల్ ఆసుపత్రికి తరలింపు**



**ఐజ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 12:**
జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం గద్వాల రోడ్డులోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనచోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో బైక్‌లపై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు.గాయపడిన వారిని స్థానికులు వెంటనే అయిజ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం గద్వాల్ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు.గాయపడిన వారిలో ఇద్దరు మల్దకల్ మండలం పెద్దోడి గ్రామానికి చెందినవారిగా, మరో వ్యక్తి కర్నూలు జిల్లా గోనెగండ్ల గ్రామానికి చెందినవాడిగా గుర్తించారు.ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి

## కొండేరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజ



**అలంపూర్,ఎర్రవల్లి మండలం (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 12:**
ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాలమేరకు ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమనాద్రి పోతురాజు నిర్వహించారు.లబ్ధిదారులు జయమ్మ, లీలవతిలకు ఇళ్ల నిర్మాణం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# రిషి కళాశాలలో ఇంటర్ ఫలితాల సంచలనం

## ఎంపీసీ, బైపిసి విభాగాల్లో రికార్డు మార్కులతో దూసుకెళ్లిన విద్యార్థుల

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి బ్యూరో)**
విడుదలైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో రిషి జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. ఎంపీసీ బైపిసి విభాగాల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో రికార్డు స్థాయి ఫలితాలు నమోదు కావడం విశేషం.

ప్రథమ సంవత్సరం ఫలితాలు:

ఎంపీసీ విభాగంలో యు. వినయ్ కుమార్ గౌడ్ 468/470 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. వేణుమాధవ్ రెడ్డి, జి. అంకిత్, జి. మాధురి, ఎ. కార్తీక్ రెడ్డి, సృజన విద్యార్థులు 467 మార్కులతో ప్రతిభ చాటారు.

బైపిసి విభాగంలో కె. అక్షిత, తానియా మహమూద్ 438/440 మార్కులతో ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు. శ్రావణి, భవిత, సౌమ్య, సురేంద్ర చక్రవర్తి, అక్షిత, ఆయేషా జువా, అఖిల, అశ్లేష యాదవ్, మౌనిక, రిషిత, నాగసాయి వైష్ణవి, మైవిన్, కె. మీనాక్షి తదితరులు 437 మార్కులతో మెరిసారు.

ద్వితీయ సంవత్సరం ఫలితాలు:

ఎంపీసీ విభాగంలో ఎం. భావన 995/1000 మార్కులతో రికార్డు స్థాయి ఫలితం సాధించారు. మొహమ్మద్ అశ్వాక్ అహ్మద్, సయ్యద్ మిస్బావుద్దిన్, శ్రీవిద్య 992 మార్కులు సాధించగా, కోటేశ్వర్ 990 మార్కులతో ప్రతిభ కనబరిచారు.

బైపిసి విభాగంలో అఫ్సా మోయిన్, పి. గాయత్రి, అమూల్య ముగ్గురు




994/1000 మార్కులతో అగ్రస్థానాన్ని పంచుకున్నారు. ఫారియా, ఫాతిమా కదీర్ 993 మార్కులు సాధించగా, నందిని రెడ్డి, వైశాలి 992 మార్కులు, శ్రీనిధి 991, సృజన, సుమేరా బేగం 990 మార్కులతో ప్రభంజనం సృష్టించారు.

ఈ సందర్భంగా కళాశాల చైర్‌పర్సన్ చంద్రకళ వెంకట్, డైరెక్టర్ వెంకటయ్య, డీన్ భూపాల్ రెడ్డి, అకాడమిక్ డీన్ కళ్యాణ్ బాబు, ప్రిన్సిపాల్స్ రాఘవేంద్రరావు, వెంకటరత్నం, ప్రసన్నకుమారి విద్యార్థులను అభినందించారు. కళాశాల డైరెక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ, తమ విద్యాసంస్థలో కార్పొరేట్ స్థాయికి ఏమాత్రం తగ్గకుండా నాణ్యమైన బోధన అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే ఉత్తమ విద్య అందించాలనే లక్ష్యంతో సంస్థను స్థాపించినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. 5

# పోచమ్మ తల్లి ఆశీస్సులుతో గ్రామ ప్రజలందరికీ సుఖ సంతోషాలు కలగాలి

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కల్వకుర్తి, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):**
పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో శ్రీ పోచమ్మ మాత విగ్ర ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహోత్సవాన్ని గ్రామ ప్రజలందరికని ఏకం చేసి ఆధ్యాత్మిక భావనను పెంపొందించాలన్నారు. పోచమ్మ మాతను గ్రామాల్లోని ప్రజలు ఆరోగ్యం సంపద సంతానం కోసం పూజిస్తారు ఆమెను గ్రామ దేవతగా కొలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాజు, ఆంజనేయులు, శ్రీశైలం, రమేష్,సురేష్, కృష్ణయ్య, పరశురాములు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# 'హ్యాపీ సండే''తో సందడి చేసిన మహబూబ్‌నగర్

**- సాంస్కృతిక ప్రదర్శనలు, క్రీడలతో ప్రజలలో ఉత్సాహం**

మహబూబ్‌నగర్, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి బ్యూరో) ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలో ఆదివారం "హ్యాపీ సండే" కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మెయిన్ స్టేడియం కామన్ గేట్ వద్ద ఉన్న ప్రధాన రహదారిపై ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలు, యోగా ప్రదర్శనలు, మ్యాజిక్ షో, మిమిక్రీ, వివిధ క్రీడాపోటీలు, కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శనలు నిర్వహించి ప్రేక్షకులను అలరించారు. ముఖ్యంగా బాలికల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల కరాటే ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. సీనియర్ సిటిజన్స్ సంఘం సభ్యులు పాటలు పాడి కార్యక్రమానికి మరింత రంజు తీసుకువచ్చారు. చిన్నారులు, యువత, వృద్ధులు ఉత్సాహంగా పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. స్వయం సహాయక సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, వారు తయారు చేసిన ఉత్పత్తులను ప్రజలకు ప్రదర్శించి విక్రయించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తాహిర్ భాష, ఎం.పి. ప్రవీణ్ కుమార్, సత్యం, మున్సిపల్ ఇంజనీర్ మురళీధర్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎ.ఈ వసంత, ఇతర మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



## ఈనెల15న,పురుషులకు వ్యాసెక్టమీ ఆపరేషన్ శిబిరం

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఈనెల 15న (బుధవారం)ఉ :10 గంటలకు గది నెంబర్ 22 పి.పి.యూనిట్ లో సంతానం కలిగిఉండి అర్హులైన దంపతులలో పురుషులకు కోత కుట్టు లేని శాశ్వత కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను ఎన్.యస్.వి పద్ధతిలో వ్యాసెక్టమీ ఆపరేషన్ శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి.ఉషారాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దంపతులకు సంతానం కలిగి ఉండి అర్హులైన కుటుంబంలో పురుషులకు శాశ్వత కుటుంబ నియంత్రణ వ్యాసెక్టమీ ఆపరేషన్ నో స్కాల్పెల్ వ్యాసెక్టమీ పద్ధతిలో సుశిక్షితులైన వైద్యులచే ఆపరేషన్ నిర్వహిస్తామని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో వారికి సాధారణ మరియు రక్త పరీక్షలు చేసి,ఆపరేషన్ చేస్తారని,ఐదు నుంచి పది నిమిషాల సమయం పట్టనున్నట్లు తెలిపారు. అనంతరం మందులు ఇచ్చి వెంటనే డిశ్చార్జ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో ఆపరేషన్ చేయించుకునేవారు ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంట్ ఖాతా బుక్ జిరాక్స్ కాపీలు వెంట తెచ్చుకోవాలని, ఆపరేషన్ కు వచ్చేవారు సందేహాలు,వివరాలకు ఆసుపత్రి హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి.యాదగిరిని నేరుగా లేదా సెల్ నెంబర్ 9014932408,9989221518 లలో సంప్రదించాలని శిబిరంలో ఆపరేషన్ చేయించుకున్న వారికి ప్రోత్సాహకంగా నాగర్ కర్నూల్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి ప్రతి ఒక్కరికి రూ /1000 ప్రోత్సాహక నగదు అందజేస్తారనితెలిపారు.

## న్యూరో హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ, వార్డులో దీూచీూ ఆఫీస్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన న్యూరో సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను మరియు 8వ,వార్డ్ 9 జంక్షన్ వద్ద రుద్ర పాలిక్లినిక్ హాస్పిటల్ ను ఆదివారం ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర,వైస్ చైర్మన్ బాదం రమేష్,కౌన్సిలర్లు నిజామొద్దీన్, మాధవి రాజు,అనంత అలివేలమ్మ,రాజేశ్వరి,శంకర్,పద్మమ్మ,ఆసిఫా బేగం,డిసిసి కార్యదర్శి శ్రీనివాసులు,సర్పంచ్ తిరుపతి గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకుడు హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

